కథ

ఉన్న గ్రామాలన్నింటినీ చూపించాలంటే భారతదేశ పటంలో సాధ్యం కాకపోవచ్చు. కాని, జిల్లాల పటాలు మాత్రమే పరిశీలిస్తే అందులో గ్రామాలన్నీ అతి చిన్న చుక్కలుగా కనిపిస్తాయి. అట్లాంటి చుక్కల్లో ఒక చుక్క క్రీతం అనే ఊరిది.

క్రీతం చాలా చిన్న గ్రామం. నేషనల్ హైవేకు చాలా దూరంలో ఉంది. పశువుల కాలి ముద్రలు, బండి చక్రాల గీరలు రోడ్డు నుంచి ఊర్లోకి దారి చూపుతాయి. ఊళ్లో మొత్తం మీద ఏ నలభయ్యో, యాభయ్యో ఇళ్లుంటాయి. అందులో ఒకే ఒక సిమెంట్ బంగళా. మిగతావన్నీ పూరి గుడిసెలు. ఆ సిమెంట్ బంగళా వాళ్లను పెద్దింటి వాళ్లంటారు. ఊరికి చిట్టచివర ఉన్నది ముని గుడిసె. ఇక ఆ తర్వాత ఇళ్లు లేవు. అన్నీ పచ్చని పొలాలే.

ముని, మేకల్ని, గొర్రెల్ని పెంచుకుని బతికే అతి సామాన్య కుటుంబీకుడు. ఒకప్పుడు అతనికి నలభైదాకా గొర్రెలూ, మేకలూ ఉండేవి. ప్రతిరోజూ ఉదయం రెండు మైళ్ల దూరంలో ఉన్న నేషనల్ హైవే దాకా వాటిని తోలుకుని వెళ్లేవాడు. గొర్రెజీవాలు గడ్డిమేస్తూ ఉంటే రోడ్డు పక్కనే ఉన్న మట్టి గుర్రం

# ఒక గుర్రం రెండు మేకలు

అనువాదం:

**డా. దేవరాజు మహారాజు**

మూలం:

**ఆర్.కె.నారాయణ్.**



బొమ్మ కాళ్ల దగ్గర కూర్చునేవాడు. కమ్మకత్తితో దగ్గర్లో వున్న ఆకులు, కొమ్మలు కోసి వేస్తూ గొర్రె జీవాల్ని తన ప్రాణం లాగా చూసుకునేవాడు.

ఉదయం బయలుదేరేముందు అతని భార్య జొన్న 'గటుక' వండిచ్చేది. మధ్యాహ్నానికి అది ఉల్లిగడ్డలు నంజుకుంటూ తినేసేవాడు. ఇది అతని దినచర్యలో ప్రధాన భాగం. అయితే ఎన్నేళ్లు గడిచినా అతని దినచర్యలో పెద్ద మార్పు రాలేదు. కాని ఇటీవల అతని ఆర్థిక స్థితిలో చాలా మార్పు వచ్చింది. ముసలితనంవల్ల ముని కృంగి కృశిస్తున్నట్లే దురదృష్టం అతని మందలో గొర్రెల్ని నాశనం చేసింది. అన్నీ పోయి ఇప్పుడు కేవలం రెండు మేకలు మాత్రం మిగిలాయి.

అతని భార్య ముసలిదే. ఆమెకు ఏ పనీ చేతకాదు. అయినా అతణ్ణి బతికించుకోవాలనుకుని, ఏదో ఒకటి చేసిపెడుతుంది. "మునక్కాయ ఆకులు తీసుకురారాదూ వండిపెడతాను " అందామె ఓ రోజు ఉదయం. "ఓ అవ్వా ఒద్దు. అవి తిని తినీ విసిగిపోయాను. నోరు చప్పబడిపోయింది. మరేదైనా వండు" అని అన్నాడు ముని. ఆమె విసుక్కుని "పళ్లన్నీ ఊడిపోయినా రుచులు మాత్రం కావాలి. సరే. ఏమేం తెచ్చుకుంటావో తెచ్చుకో వండిపెడతాను" అంది. "ఇంకో ఏడాదైనా బతుకుతావో లేదో పాపం.... ఇష్టమైనవి చేసి పెడదామంటే ఇంట్లో ఎప్పుడూ ఏవీ ఉండవు. ఇప్పుడు కూడా అంతే. ఇంట్లో పప్పులూ ఉప్పులూ అన్నీ నిండుకున్నాయి. వెళ్లి తీసుకురా" అని తేవాల్సిన సామాను వివరంగా చెప్పింది. చెప్పినవన్నీ మరిచిపోకుండా మళ్లీ ఒకసారి మనసులో తలుచుకుంటూ ముని దుకాణానికి వెళ్లాడు.

దుకాణం మీద చాలామంది ఉన్నారు. అతడు వెళ్లి మెట్లకింద కూర్చున్నాడు. ఎట్లాగైనా షావుకారు కంట్లో పడాలని దగ్గడం, కాండ్రించి ఉమ్మెయ్యడం చేశాడు.

"ఏం పిలగా అట్లా దగ్గుతావ్. అంత గట్టిగా దగ్గితే తొందరగా పైకెళ్లి పోతావ్" అన్నాడు షావుకారు. ముని మొహమాటం కొద్దీ నవ్వాడు. తనను పిలగాడా అన్నందుకు ఎలాగైతేనేం తననుకున్న పని అయ్యింది. షావుకారు తనని చూశాడు. అతనే మళ్లీ అన్నాడు. "ఏం తాత అట్లా నవ్వుతావ్. నీకేమైంది? పిలగానివి గాక పెద్దమనిషివా? చేస్తే ఇంకో పెండ్లాన్ని చేసుకుంటవ్. కాని ముసలిది బతికే ఉంది గదా పాపం..." పెళ్లి ప్రసక్తి రాగానే ముని బొలబొలా నవ్వాడు. షావుకారు విసిరిన ఛలోక్తికి లోలోన సంతోషించాడు. కొద్దిసేపు విషయం మార్చి లోకాభిరామాయణం మాట్లాడాడు. ఆ ఊళ్లో ఎవరి సంభాషణ అయినా ఎట్లా ముగుస్తుందో వాళ్లదీ అట్లాగే ముగుస్తుంది. అంతకు కొద్దినెలల క్రితం నగరానికి లేచిపోయిన పోస్ట్‌మ్యాన్ భార్య ప్రసక్తి రావడం షావుకారుకు ఎంతో సంతోషం కలిగించింది. ఎప్పుడైనా సరే షావుకారు అట్లా ఉల్లాసంగా ఉన్నప్పుడు ముని తనకు కావల్సిన సరుకులు ఉద్దెర అడుగుతాడు. షావుకారు సామాన్లన్నీ ఇస్తాడు. ఒక్కోసారి మాత్రం తెప్పిస్తే తనకే నష్టం అని తెలుసు. నోరు మూసుకుని ఉంటే ఆమెకు తన మీద జాలి కలుగుతుంది. పెద్దింటి వాళ్ల దగ్గరో, మరెవ్వరి దగ్గరో కూలి పనిచేస్తుంది. ఎలాగో సాయంత్రానికి తిండి సంపాదిస్తుంది. ముని మాట్లాడకుండా వెళ్లి రెండు మేకల్ని తోలుకుని చో చో అని అదిలిస్తూ బయలుదేరాడు. ఆలోచిస్తూ తలవంచుకుని నడుస్తున్న మునిని ఊళ్లో కొందరు పలకరించారు. కాని అతడు వినిపించుకోలేదు.

మునికి పాత రోజులు జ్ఞాపకాని కొచ్చాయి. నలభై మేకలున్న రోజుల్లో తన మాటకు కొంత విలువ ఉండేది. కాని ఇప్పుడూ? తనను తన అంతకుముందు తీర్చాల్సిన బాకీ తీర్చనందుకు నోటికి వచ్చిన బూతులు తిడతాడు. ముని అన్నీ సహిస్తాడు. ఆరోజు అట్లాగే అయ్యింది. పాతబాకీ తీర్చందే ఏదీ ఇవ్వనన్నాడు. కొద్ది రోజుల్లో తన కూతురు నుండి డబ్బు వస్తుందని, బాకీ తీరుస్తానని ముని అబద్ధం చెప్పాడు. కానీ షావుకారు నమ్మలేదు.

ముని మారు మాట్లాడకుండా ఇంటికి తిరిగి వచ్చాడు. భార్య ముందు కసి కొద్దీ షావుకారును బూతులు తిట్టాడు. ఇంటి చెట్టుకు కాసిన మునగకాయలు అమ్మి ఏదైనా తెచ్చి వండమన్నాడు. ఆమె ఎప్పటిలాగే " ఉండు. ఉపవాసముండు. ఎవరి కొరకుంటావు?.... ఫో కనీసం ఆ మేకలైనా మేపుకుని రా ఫో" అని ముని అసమర్థత పట్ల విసుక్కుంది. ముని కిమ్మనలేదు. అలాంటప్పుడు ఆమెకు కోపం రెండూ మేకల్ని చూస్తే కుర్రకారుకు వేళాకోళంగా ఉంటుంది. చూస్తుండగా అప్పుడే తనకు డెబ్బయ్యేళ్లు గడిచిపోయాయి. ఈ వయసులో తను ఇంకేమి సాధించగలడూ? ఎలాగూ తనింకా చాలా యేళ్లు బతకడు. ఒకవేళ చచ్చిపోతే తన భార్య ఏమౌతుంది? కనీసం పిల్లలున్నా వాళ్లని, వాళ్ల సంసారాల్ని చూస్తూ కాలక్షేపం చెయ్యొచ్చు. కాని తనకు ఎవరూ లేరు. ఇంట్లో పిల్లలుంటే ఎంత ఆనందంగా ఉంటుంది? పక్క ఊళ్లో ఉన్న తన తమ్ముడికి చాలామంది కూతుర్లున్నారు. అవసరమైనప్పుడు వాళ్లనే తన కూతుళ్లుగా చెప్పుకుంటాడు. కడుపునిండా పిల్లల్ని కనుకున్న వాళ్లకు ఎంతో గౌరవం లభిస్తుంది. తనకు ఆ గౌరవం లేదు. అందుకే తనను తన బతుకును చూస్తే జనానికి వేళాకోళంగా ఉంటుంది. మనిషికి ఒక్కోసారి తనపై తనకే జాలి కలుగుతుంటుంది. ఏదైనా విషయం వచ్చినప్పుడు ముని చెప్పుకుంటూ ఉంటాడు. "మా కుటుంబంలోనే కాదు, మొత్తం ఈ ఊళ్లోనే అందరికంటే నేను బీదవాణ్ణి. అందరికీ నేను లోకువ. కాని నాకు

## తల్లిదండ్రుల పోలికలు

సహజంగా పిల్లలకు వస్తుంటాయి. బిగ్‌బీ అమితాభ్‌బచ్చన్, జయాబచ్చన్‌ల కుమారుడైన అభిషేక్ గురించి తల్లి జయే స్వయంగా ఓ జోకు చెప్పారు. అభీ తండ్రిలాగా పొడుగ్గా వుంటాడనీ, ఆయనలాగే ఎడమచేతివాటం గలవాడనీ, బాగా డాన్సులు చేస్తాడనీ, అదనీ, ఇదనీ చెప్పుకోవడం అందరికీ తెలుసు. కానీ జయ చెప్పిందేమిటంటే, "అభీ మాంఛి మూడ్‌లో వున్నప్పుడు అచ్చం నాలాగే వుంటాడు" అని. మరి మూడ్స్ బాగాలేనప్పుడెలా వుంటాడో? దానిక్కూడా ఆమె నవ్వుతూ "ఇంకెవరిలా? అచ్చం వాళ్ల నాన్నలా!" అన్నారట. బాగుంది జోకు! పరిశీలించి చూస్తే ఆమె అన్నదీ నిజమేనండోయ్! ఇంతకూ బిగ్ బీగారేమంటారో?

ఎస్.



అందరూ గొప్పోళ్లే." అని ఖిన్నవదనంతో వెళ్లిపోతుంటాడు. ముని ఇప్పుడు అలాగే పోతున్నాడు. చివరికి ఓ నలభై నిముషాల తర్వాత హైవే దగ్గర్లో వున్న గుర్రం బొమ్మ దగ్గరికి చేరాడు.

గుర్రం బొమ్మ వున్న అరుగుమీద కూర్చుంటే మునికి చాలా ఉపయోగాలున్నాయి. అక్కడి నుండి తన గొర్రెల్ని కనిపెడుతూ ఉంటాడు. హైవే మీద వెళ్తున్న లారీలు, బస్సులు చూస్తుంటాడు. అట్లా చూస్తున్నప్పుడు తనకు తెలియని ప్రపంచం చాలా ఉందని అనుకుంటాడు. బాగా ఎండగా ఉంటే మాత్రం గుర్రం బొమ్మ కడుపు కింద నీడలోకి జరిగి కూర్చుంటాడు. గుర్రం బొమ్మ చాలా పెద్దది. అది మట్టి బొమ్మ. దానికి ఒకప్పుడు వేసిన రంగులు వెలసిపొయ్యాయి. అయినా బొమ్మలో హుందాతనం, గొప్పతనం తగ్గలేదు. ముందు రెండు కాళ్లు గాలిలో నిలిపి, వెనక రెండు కాళ్లమీద శరీరాన్నంతా నిలిపి, తోకను ఎత్తిపట్టి ఎంతో ఉద్రేకంతో, ఉత్సాహంతో ఉన్నట్టు కనిపిస్తుంది. పక్కనే సైనికుడి బొమ్మ కూడా ఉంది. ముందుకు పొడుచుకొచ్చిన ఎర్రని కళ్లు, సన్నగా మెలికలు తిరిగిన మీసాలు, బలిష్టమైన కండరాలతో వున్న యుద్ధవీరుడి మట్టి విగ్రహంలా అది. ఎండకూ వానకూ కొంత పాడైపోయినా ఆ మట్టి విగ్రహాలు ఇంకా మంచి స్థితిలోనే ఉన్నాయి.

ముని ఎప్పటిలాగే ఆ రోజు కూడా గుర్రం బొమ్మ నీడలో కూర్చుని ఉన్నాడు. రోడ్డు మీది నుండి ఒక పచ్చకారు దూసుకు వస్తున్నట్లు గమనించాడు. తీరా చూస్తే అది కారుగానీ, బస్సుగానీ కాదు. మధ్యరకం. సామాన్యంగా రోడ్డు మీద వెళుతుంటే రకరకాల వాహనాల గూర్చి ముని భార్యకు చెబుతుంటాడు ఇప్పుడు ఈ వాహనం గూర్చి ఎలా చెప్పాలో అని ఆలోచిస్తూ ఉండగానే ఆ పచ్చ మోటారు ట్రక్ దగ్గరి కొచ్చింది. దాన్ని నడిపిస్తున్న విదేశీయుడు అందులోంచి దిగాడు. చుట్టూ కలియచూసాడు. ముని దగ్గరగా వచ్చి ఇంగ్లీషులో "చూడండి. దగ్గర్లో పెట్రోల్ బంక్ ఏదైనా వుందా? లేక మరో కారేదైనా వచ్చేదాకా ఆగాల్సిందేనా?" అని అడిగాడు. ఇంకా ఏదో అడగాలని అనుకుంటూ ఉండగానే అతని దృష్టి పక్కనే వున్న గుర్రం బొమ్మ మీద పడింది. "మార్వెలెస్" అని కేకేసాడు. అడగదలుచుకున్నది మరిచిపోయి, బొమ్మను పరిశీలనగా చూశాడు. మునికి అతణ్ణి చూస్తే భయమేసింది. ఎత్తయిన మనిషి. ఎర్రటి రంగు, అర్థం కాని మాట.... లేచి పరుగెత్తాలనుకున్నాడు. కాని వయసు ఆ పని చేయడానికి అనుకూలంగా లేదు. వయసులో ఉన్నప్పుడు ముని చిరుత పులుల్ని ఎదుర్కొన్న రోజులున్నాయి. కానీ ఇప్పుడూ? ముని భయపడటానికి మరో కారణముంది. ఆ ఇంగ్లీషు మనిషి ఖాకీ దుస్తుల్లో ఉన్నాడు. అతను పోలీసువాడో, మిలటరీవాడో తెలియదు. పారిపోవడానికి ప్రయత్నిస్తే కాల్చి పారేస్తాడేమో కూడాను. కుక్కలు పరిగెడితేనే వెంట పడతాయన్న విషయం జ్ఞాపకానికి కొచ్చి ప్రయత్నం మానుకున్నాడు. భయం భయంగా తన మేకలవైపు చూసుకున్నాడు. విదేశీయుడికి అప్పుడే జ్ఞాపకానికి కొచ్చింది కాబోలు. "నమస్తే. హౌడూయూడూ" అన్నాడు చేతులు జోడించి. అతను ఇంగ్లీషులో మాట్లాడుతున్నాడని మునికి కొంచెం అర్థమయింది. "యస్" "నో" అనే రెండు మాటలు తప్ప మునికి ఇతర ఏ ఇంగ్లీషు పదమూ తెలియదు. అందుకే మెల్లగా గొంతు సవరించుకుని, భయాన్ని అదిమిపెట్టి, తన మాతృభాష తమిళంలో సంభాషణ మొదలుపెట్టాడు.

"నా పేరు ముని. అదిగో ఆ గుట్టవెనక కనిపించేదే మా ఊరు క్రీతం. ఈ రెండు మేకలూ నావే. అతి కష్టం మీద సాదుకుంటున్నాను. విదేశీయుడు సగం కళ్లు మూసి శ్రద్ధగా ముని చూపుతున్న మేకల్ని, గుట్టను, ఊరిని, చూశాడు. జేబులోంచి వెండి పెట్టె తీసి, అందులోంచి ఒక సిగరెట్ అంటించుకున్నాడు. వెంటనే "డుయూస్మోక్?" అని అడుగుతూ జవాబుకోసం ఎదురుచూడకుండా సిగరెట్ అందించాడు. సిగరెట్ తాగాలని మునికి ఎన్నాళ్లనుంచో కోరికగా వుంది. కొనుక్కుని తాగే తాహతు లేదు. అకస్మాత్తుగా అవకాశం లభించడంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఎదురుగా వున్న వ్యక్తి ప్రమాదమైన వాడు కాదని అనిపించింది. సిగరెట్ అందుకుని, అంటించి దమ్ములాగగానే దగ్గుతెర ముందుకొచ్చింది. కాని ప్రతి దమ్ములో ఒక అనిర్వచనీయమైన ఆనందం ఉందని అనిపించింది.

"ఐయామ్ ఫ్రమ్ న్యూయార్క్" వెనక జేబులోంచి కార్డుతీసి చూపించాడతను. మునికి మళ్లీ భయమైంది. అరెస్ట్ వారెంట్ లాంటిది చూపుతున్నాడేమోనని... పోలీసు చేతిలో పడితే ప్రాణాలతో బయటపడడం కష్టం అని విన్నాడు గనక వణుకుతున్న గొంతుతో చెప్పాడు.

"దేవుని సాక్షిగా చెబుతున్నానయ్యా నాకేం తెలియదు. పైన భగవంతుడున్నాడు. వాడన్నీ చూస్తూనే ఉన్నాడు. హత్య చేసిన వాడు ఎన్నాళ్లని తప్పించుకు తిరుగుతాడూ?" కొన్ని వారాల క్రితం ముని వున్న గ్రామం క్రీతంకు, పక్క గ్రామం కుప్పంకు మధ్య ఒక శవం కనిపించింది. ఆ హత్య గురించి అనేకులు రకాలుగా అనుకున్నారు..

## సుమంత్ ఆశలు



**తొ**లిచిత్రం 'ప్రేమకథ' వల్ల ప్రతిభగల నటుడైనా, సుమంత్‌కు పేరు రాలేదు. తాత, మేనమామా గొప్పనటులైనా సుమంత్‌కు తగిన ఇమేజ్ రానేలేదు. అతన్ని సరిగ్గా చూపకపోవటంతో, 'యువకుడు, పెళ్లిసంబంధం' చిత్రాలు కూడా అతన్ని నటుడుగా నిలబెట్టలేకపోయాయి. ఇప్పుడు నిర్మాణంలో వున్న రెండు చిత్రాలు 'శభాష్, రామ్మా, చిలకమ్మా'ల మీద సుమంత్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. మొదటిదాంట్లో పోలీస్ అధికారిగానూ, రెండోదాంట్లో రఫ్ అండ్ టఫ్ పాత్రలోనూ చేస్తున్నాడు. నటనలో శిక్షణ తీసుకున్న సుమంత్‌లో మంచి ఈజ్ వుంది. మంచినటుడవుతాడు కానీ చాలా స్ట్రగుల్ కావలసివుంది. తన సరసన నటించే హీరోయిన్లను కూడా సరిపోయే వారిని ఎంపిక చేసుకోవలసివుంది. మరా రెండు చిత్రాలూ విడుదలైతే తెలుస్తుంది.

ఎస్.

"ఐ యామ్ ష్యూర్ ఈ గుర్రం విగ్రహం ఎప్పుడు తయారయ్యిందో మీకు తెలిసి ఉండొచ్చు." అన్నాడతను నవ్వుతూ అతను కార్డు జేబులో పెట్టుకుని నవ్వుతూ మాట్లాడడం వల్ల ముని మనసు కొంచెం తేలిక పడింది. "నన్నేమీ అడగొద్దు. హత్యలు చేసేవాళ్లు మా ఊళ్లోనే లేరు. మరి పక్క ఊళ్లో వాళ్ల సంగతి నాకు తెలియదు. ముని మాట్లాడుతూ వున్న తమిళం ఒక ముక్క అర్థంకాని "ప్లీజ్. నేను పదాలు మెల్లగా పలుకుతాను. అలాగైనా అర్థం చేసుకో ఈ దేశంలో చాలా మందికి ఇంగ్లీషు వచ్చు. దేశమంతా తిరిగాను కాని, నీలాగా ఇంగ్లీషు రానివాళ్లు ఎవరూ కనిపించలేదు. ఇంగ్లీషు వచ్చినా మాట్లాడగూడదన్న నియమం ఏదయినా ఉందా? అన్నాడు అర్థిస్తున్నట్లుగా ముఖం పెట్టి ముని అర్థంగాని ధ్వనులేవో చేశాడు గొంతులో. విదేశీయుడు తను ఇండియా రావడానికి కారణాలు, రావడంలోని కష్టాలు, వచ్చాక కలిగిన అనుభవాలు చెప్పాడు. చాలాసేపు ఆగకుండా మాట్లాడుతున్న విదేశీయుణ్ణి ముని ఆశ్చర్యంగా చూశాడు. తిప్పుతున్న కళ్లను, చేతులను బట్టి అతను పాత అనుభవాలేవో చెబుతున్నాడనుకున్నాడు. తనుకూడా తమిళంలో ప్రారంభించాడు. తన చిన్నప్పటి విశేషాలతో మొదలుపెట్టాడు. కాని మధ్యలోనే మరిచిపోయి, గొర్రెల్ని తోడేళ్లు ఎలా తింటాయో చెప్పాడు ముని కూడా అతని లాగా చేతులు పైకెత్తి తిప్పుతూ మాట్లాడాడు. కాయలు కాసి వున్న ముని చేతుల్ని చూసి మునికి కట్టెలు కొట్టడం వృత్తేమో ననుకున్నాడు విదేశీయుడు.

"ఓ.యా నాకు ఇష్టమే కట్టెలు కొట్టడం అది నా హాబీ వారాంతం సెలవుల్లో నేను చేసే పనుల్లో అదొకటి. నీ గొడ్డలేదీ? ఒకసారిలా యివ్వు చూస్తాను. కర్రలు చెక్కడమంటే భలే సరదా నాకు."

మునికి ఇదంతా అయోమయంగా ఉంది. ఇదంతా ఎందుకు ఈయనతో. వెళ్లిపోవడం మేలు అనుకుని "నేను ఊళ్లోక వెళ్తున్నాను" అని చెప్పి ఊరివైపు తిరిగాడు. కాని విదేశీయుడు భుజం పట్టి ఆపాడు. "అనువదించి చెప్పే వాళ్లు ఇక్కడ ఎవరూ లేరా?..." అని అడిగాడు. మళ్లీ సంభాషణ ప్రారంభిస్తూ "ఇది చాలా బావుంది. నీకు తగిన మంచి ధర కూడా ఇవ్వగలను" అన్నాడు.

గుర్రంవైపు చూడగానే ముని అర్థం చేసుకున్నాడు. అతను గుర్రం గురించి మాట్లాడుతున్నాడని. "అవునవును. ఇది మా తాతాల నాటినుండీ ఉంది." అని చెబుతూ ఆ బొమ్మ గురించి వాళ్ల తాతలేం చెప్పేవారో అవన్నీ చెప్పాడు.

ముని తమిళంలో మాట్లాడుతూ ఉంటే విదేశీయుడికి విచిత్రంగా తోచింది. "నేను టేప్ వెంట తెచ్చుకుంటే నీ ధ్వనులన్నీ రికార్డు చేసుకునేవాణ్ణి" అన్నాడు.

..."ఆ రోజుల్లో మాకు బళ్లులేవు. ఉన్న బళ్లలోకి బ్రాహ్మణులు తప్ప వేరే వాళ్లు వెళ్లగూడదు. ఈ రోజుల్లో లాగా కాదు గదా! అప్పుడు అలాంటి నియమాలుండేవి. మా తాతగారి కాలం నుండీ మేం పొలాల్లో పని చేసేవాళ్లమే.. అయినా అవన్నీ ఇప్పుడెందుకుగానీ, మీ భాషలో మాట్లాడడం మా ఊర్లో మా పోస్ట్‌మాన్ ఒక్కడికే వచ్చు. కాని ఈ మధ్య అతను ఎవరితో మాట్లాడడం లేదు. అతని భార్య ఎవరితోనో లేచిపోయింది. నిజానికేమిటి గానీ.... ఆడాళ్లంతేనయ్యా! మగాడు సరిగా కాపలా కాయకపోతే ఇల్లు అమ్మి లేచి పోగలరు." మునికి తన మాటలు తనకే విచిత్రంగా అనిపించి బొలబొలా నవ్వాడు. విదేశీయుడు కూడా మొహమాటం కొద్దీ మర్యాద కోసం నవ్వాడు. అతను మరో సిగరెట్ అంటించి ఒకటి మునికి ఇచ్చాడు. ఇట్లా సిగరెట్లు ఇస్తూ ఉండడం మునికి సరదాగా, సంతోషంగా ఉంది.

"మా పూర్వులు చెప్పారు. లోకంలో పాపాలు ఎక్కువైనపుడు భగవంతుడు 'కలికి' అవతారమెత్తుతాడు. ఈ కలియుగం అంతరించి పోగానే ఈ గుర్రానికి ప్రాణమొస్తుంది. స్వైర విహారం చేసి పాపాత్ములను చంపేస్తుంది" ముని ఉల్లాసంగా ఉండడం చూసి విదేశీయుడి క్కూడా సంతోషం కలిగింది. ఇంత పెద్ద విగ్రహం ఎక్కడ పెట్టుకుంటారని అడుగుతున్నాడేమో ననుకుని...

"యు.యస్. తీసుకెళ్లిన తర్వాత దీని విలువ ఇంకా పెరుగుతుంది. నా ఇంట్లో దీన్ని తగిన స్థలంలో పెడతాను. నా బుక్‌షెల్ఫ్ జరుపుతాను. అప్పుడు తగినంత ఖాళీ స్థలం ఏర్పడుతుంది. నీకు తెలుసో తెలియదో నేను అయిదు బుక్ క్లబ్‌లలో మెంబర్ని. నా భార్య రూత్ నా మాట వింటుంది. హాల్లో మధ్యన దీన్ని పెడితే పార్టీలప్పుడు కూడా దీన్ని కదిలించాల్సిన పని

## కరిష్మకు బెనెగల్ ఖితాబు



ఆ మధ్య విడుదలై అంత బాగా ఆడని చిత్రం రేఖ, కరిష్మాకపూర్, మనోజ్‌బాజ్‌పాయి నటించని 'జుబైదా'. చిత్రం బాగా నడవకపోయినా, బెంగాలీ దర్శకుడు కరిష్మ నటనను చాలా మెచ్చుకున్నాట్ట. గతంలో గొప్పదర్శకుడైన సత్యజిత్ రే దక్షిణాది నటి జయప్రదను "ప్రపంచంలోనే జయప్రదంత అందగత్తె మరొకరుండరు" అని ప్రశంసించిన సంగతి అందరికీ తెలుసు. ఇప్పుడు మరో బెంగాలీ కరిష్మను ప్రశంసించటం యాదృచ్ఛికమే అనుకోవాలి. ఇంతకూ ఆయనన్నదేమిటంటే, "ఆ చిత్రంలో కరిష్మ అద్భుతంగా నటించింది. ఆమెలో నేను కీర్తిశేషురాలు స్మితాపాటిల్‌లో కనిపించిన స్పార్క్ చూశాను" అని. ఇంకో సర్టిఫికెట్టు కావాలా కరిష్మకు?

ఎస్.

ఉండదు. అందరం ఈ విగ్రహం చుట్టూ చేరి డ్రింక్ తీసుకోవచ్చు.

"అసలీ కలియుగం ఎప్పుడు అయిపోతుందో మీకు తెలిసే ఉండాలి."

"అదేం పెద్ద సమస్య కాదు. ఈ బొమ్మనా ట్రక్కు వెనక డిక్కీలో పట్టించొచ్చు.

"ఆది విష్ణువు ఒక్కడే దేవుడు. కాని అవసరమొచ్చినప్పుడల్లా ఇట్లా అవతారాలెత్తుతుంటాడు.

"ఓ...నో...నేను పెద్ద మిలియనీర్‌ని కాదు. మామూలు వ్యాపారస్తుణ్ణి. నేను కాఫీ వ్యాపారం చేస్తాను." కాఫీ అనే మాట మునికి అర్థమైంది.

"ఇక్కడ తమరికి కాఫీ దొరకదు. ఇంకా పైకి వెళ్లాలి. అక్కడ మార్కెట్టుంటుంది. హోటళ్లు కూడా ఉన్నాయి."

"అదే అదే నేనేం మిలియనీర్‌నేమీ కాదు. మామూలు వ్యాపారం నాది. నెలకు కేవలం అరనై నిముషాల టీ.వి.టైం కొనగలిగాను. అంతే సరే ఇక వ్యాపార విషయానికొద్దాం. వంద రూపాయల కివ్వగలరా? ఈ విగ్రహాన్ని?"

విదేశీయుడు ఆగకుండా ఇంగ్లీషులో మాట్లాడుతున్నాడు. మునికూడా ఆగకుండా తమిళంలో మాట్లాడుతున్నాడు. ఒకరిది ఒకరికి అర్థం కాకుండా సంభాషణ కొనసాగుతూ ఉంది.

"ఇన్ని విషయాలు నాకెట్లా తెలిసాయని ఆశ్చర్యపోతున్నారా? మా ఊళ్లో మేం వీధి నాటకాలాడుతూ ఉంటాం. నాకెప్పుడూ ఆడ వేషాలిస్తుంటారు. రాత్రి భోజనాల తర్వాత మొదలుపెడితే తెల్లవారిందాకా ఆడుతూనే ఉంటాం."

"నాకు ఈ సైనికుడి బొమ్మ కూడా తీసుకోవాలని ఉంది. కాని డబ్బులయిపోయాయి. ఈ గుర్రం గురించి నేను ఎయిర్ టికెట్ కాన్సిల్ చేసుకోవాలి. వెళితే నా భార్య రూత్ ఎయిర్‌లో వెళుతుంది. నేను మాత్రం ఈ గుర్రాన్ని భద్రంగా ప్యాక్ చేయించి ఒడలో వెళ్తాను.

"మేము రామాయణం వేసినప్పుడు నాకు సీత వేషం ఇచ్చారు. మా స్కూలు మాష్టారు మాకు పాటలు, పద్యాలు నేర్పాడు. అందులో పది తలల రాక్షసుడున్నాడు. రావణుడు తెలుసా మీకు?"

"మీరు కొంచెం సాయపడితే ట్రక్కులో సీటు జరిపి ఈ గుర్రాన్ని పెట్టుకుంటాను..."

"భారతం కూడా మంచిదే. ఎప్పుడైనా విన్నారా మీరు? కృష్ణుడు ఆపత్కాల బాంధవుడు, జగద్రక్షకుడు ఆ పంచపాండవుల్ని రక్షిస్తూ ఉంటాడు."

"పెద్ద కష్టమేమీ కాదు. ఈ మూలల్లో కొంచెం సిమెంట్ పగులగొడితే అమాంతం విగ్రహాన్ని పైకి లేపొచ్చు" కొద్ది సేపటి తర్వాత ముని అవతారాల గురించి మరిచిపోయి "మీకెందరు పిల్లలూ" అని అడిగాడు. చెయ్యి ప్రశ్నార్థకంగా ఊపుతూ

"నేను వంద రూపాయలంటున్నాను." అన్నాడతను వినయంగా.

"ఆడవాళ్లెందరు, మగవాళ్లెందరు? అల్లుళ్లు దొరకడం మీ దేశంలో కూడా కష్టమేనా? ముని.

"అర్థమవడం లేదా? వంద వంద" అని జేబులోంచి వంద రూపాయల నోటు తీసి చూపించాడు. మునికి అప్పుడు అర్థమైంది. అతని మాటల్లో ఏదో డబ్బు ప్రసక్తి వుందని. అలాంటి నోట్లు ముని ఎప్పుడూ చూడలేదు. రూపాయలు, పదులు తప్ప వందలూ, వేలూ మునికి తెలియవు. రోజంతా పనిచేసి కూలికింద నాణాలు తెచ్చుకున్నాడు తప్ప, ఎప్పుడూ అలాంటి పెద్ద నోట్లు తెచ్చుకోలేదు. బహుశా అతడు చిల్లర అడుగుతున్నాడేమో ననిపించి చెప్పాడు.

"మా గ్రామ పెద్ద నడగండి. ఎంత పెద్ద నోటుకైనా చిల్లర ఇస్తాడు. అతని పూజా మందిరం తప్పితే, కళ్లు తిరిగి పడిపోయేంత వెండి, బంగారం ఉందని చెప్పుకుంటారు. లక్షరూపాయలకైనా చిల్లర ఇవ్వగలడు. ఊళ్లో అందరికీ వడ్డీలకు ఇస్తుంటాడు కదా డబ్బు అందుకని! ఈ మధ్య నా మీద అతను కోపంగా ఉన్నాడులేండి. అతని గుమ్మడికాయలన్నీ ఓ రోజు రాత్రి ఎవరో కోసుకుపోయారు. ఆ పని చేసింది నేనూ, నా మేకలూ అని అతని అనుమానం. అందుకే ఈ మధ్య నేను గాని, నా మేకలు గాని అతని కంట్లో పడకుండా తిరుగుతున్నాం" అని మేకల వైపు చూపించాడు ముని. ఒకసారి వాటిని దగ్గరికి రమ్మన్నట్టు సంకేతంగా కేకేసాడు.

ముని చూపులో అతను కూడా చూపు కలిపి మేకల్ని చూశాడు. ముసలాడికి మేకలు ప్రాణం లాగుంది గనక వాటిని కొంచెం ముద్దు చేసి ముసలాణ్ణి సంతోషపెడదామనుకున్నాడు. అందుకే అతడు వాటి దగ్గరి దాకా వెళ్లి వాటి వీపు నిమిరాడు. మునికి అది అమితానందం కలిగించింది. ఇంత క్రితం చూపిన డబ్బు మేకల గురించే అయి వుంటుంది అని అనుకున్నాడు. ముని చిరకాల వాంఛ తీరబోతోంది. ఈ మేకల్ని అమ్మెయ్యాలని వచ్చిన డబ్బుతో రోడ్డుమీద చిన్న దుకాణం పెట్టుకోవాలని చాలాకాలంగా అనుకుంటూ ఉన్నాడు. వేచిన వేరుశనగలు, పచ్చి కొబ్బరి వగైరా పెట్టుకుంటే రోడ్డుమీద నడిచే జనం కొనుక్కుపోతారు. ఆలోచనలు పూర్తిగా కొనసాగకముందే ఆ విదేశీయుడు చేతులు

## నటుడవుతున్న గాయకుడు

**బాలీవుడ్** గాయకుడు లక్కీఅలీకి లభించింది ఈ అవకాశం. అదీకూడా సోనూనిగమ్ తరువాతేననుకోండి. ఇక్కడ చిత్రం తీయబోయేది స్టయిల్‌బాయ్‌గా ప్రసిద్ధి పొందిన అలనాటి నటుడు దేవ్ ఆనంద్. 'లవ్ ఆన్ టైమ్స్ స్క్వేర్' అనే కొత్తచిత్రం తీయసంకల్పించిన దేవ్, దాంట్లోకి గాయకుడు లక్కీ అలీ అయితే బాగుంటాడనుకుని, అతన్ని సంప్రదించాడట. తన 'గుడ్‌లుక్స్'ను క్యాష్ చేసుకోవటానికి ఇట్లాంటి అవకాశం వచ్చినందుకు అలీ ఉబ్బితబ్బిబ్బవుతున్నాట్ట. దేవ్ ఆనంద్ యుఎస్‌లోని చక్కని లొకేషన్స్‌ను ఎంపిక చేసుకునేందుకు



అక్కడికి వెళ్లాటట. మరో వార్త ఏమిటంటే, బాలీవుడ్ చిత్రాల్లాగా దీన్ని రెండేళ్లపాటు తీయకుండా, మూడంటే మూడేనెలల్లో తీసేయాలని దేవ్ అభిప్రాయంట. అట్లా చేస్తే దక్షిణాదిచిత్రాలను బీట్ చేసినట్లు అవుతుంది. ఇది కనుక సక్సెస్ అయితే బాలీవుడ్ నిర్మాతలంతా దేవ్ సాహెబ్‌ను అనుసరిస్తారేమో!

ఎన్.

దులుపుకుని, వెనక్కి తిరిగొచ్చాడు. ఈసారి వందరూపాయల నోట్లు కాకుండా, పది రూపాయలవి పదినోట్లు మునిచేతిలో పెట్టాడు. అంతదాకా ముని పిడినోట్లు ఇవ్వమని అడుగుతున్నాడేమో ననుకున్నాడు విదేశీయుడు.

"ఇవీ... మొత్తం మీకిస్తానన్న రూపాయలు. మీరు మీ భాగస్వామి ఎవరైనా ఉంటే అతనితో కలిసి పంచుకోండి."

ముని తనకంతా అర్థమైపోయిందనుకున్నాడు. వందరూపాయలంటే ఎక్కువే. తను లాభంలోనే పడ్డాడనుకుని "వీటిని అందులో తీసుకెళతారా?" అని మోటారు వైపు చూపించాడు. రవాణా గురించి మాట్లాడుతున్నట్లుగా ఉందనుకుని విదేశీయుడు తల ఊపాడు.

"అయితే భద్రంగా తీసుకెళ్లండి. మోటార్లో వెళ్లడం వాటికి కొత్త. కాని ఒకటి, నేను కనబడకుండా వెళ్లిపొయ్యాక వాటిని నెమ్మదిగా తీసుకెళ్లండి. నేనిక్కడ ఉన్నానో అవి మీ వెంటరావు. రేపు నేను నరకం వెళ్లినా ఇవి నాతో పాటే వచ్చేవిగా ఉన్నాయ్" అని తన చమత్కారానికి తానే నవ్వుకుని నమస్కరించి అక్కడినుండి వెళ్లిపొయ్యాడు ముని.

ముని డబ్బు తీసుకుని నవ్వుతూ ఊర్లోకి వెళ్లి పొయ్యాడు. సాయంపట్టడానికి ఎవరినైనా మనుమల్ని తీసుకొస్తాడేమో ననుకుని చాలాసేపు బొమ్మ అరుగుమీద కూర్చున్నాడు విదేశీయుడు. చుట్టుపక్కల చూసినా లాభం లేకపోయింది. చాలా సేపటికి రోడ్డు మీదనుండి పోతున్న ఒక లారీని ఆపాడు. అందులోంచి కొందరు మనుషులు దిగారు. అతని కోరిక మేరకు గుర్రం బొమ్మను ట్రక్కులో కెక్కించారు. కొంత పెట్రోలు కూడా పోశారు. విదేశీయుడు వాళ్లకి డబ్బిచ్చాడు. వాళ్లు విదేశీయుడి ట్రక్ స్టార్టయి కదిలేదాకా ఉన్నారు.. సంతోషంగా వీడ్కోలు చెప్పారు. అప్పటికే చీకటి పడుతోంది...

ముని మళ్లీ వెనక్కి చూడకుండా సంతోషంతో ఇల్లు చేరాడు. ధోవతిలో నడుముకు చెక్కుకున్న డబ్బు ఎవరూ చూడకుండా జాగ్రత్త పడ్డాడు. ఇంట్లోకి వెళ్లగానే ముందు గుమ్మం మూసేసాడు. అన్నం వండుతున్న భార్య దగ్గరికి వెళ్లి రహస్యంగా డబ్బులు చూపించాడు.. పొయ్యి మంట వెలుగులో ఆమె నోట్లు లెక్క పెట్టింది.

"అమ్మో వంద రూపాయలు! ఎక్కడివీ? దొంగతనం చేయలేదు కదా?" అని ఆందోళనగా అడిగింది. ఎంత కష్టపడ్డా తమకు ఒక రోజులో అన్ని రూపాయలు రావని ఆమెకు స్పష్టంగా తెలుసు.

ముని చిన్నగా సకిలించాడు. "మన రెండు మేకల్ని ఒక ఇంగ్లీషతనికి అమ్మేశాను. వాటిని అతని మోటార్లో తీసుకెళతానన్నాడు. మన మేకల్ని చూసి ఎంత ముచ్చటపడి పోయాడు పాపం!

మాటలు ఇలా సాగుతూ ఉండగానే వీధి గుమ్మం చప్పుడయ్యింది. ఆమె వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా తమ రెండు మేకలూ బుద్ధిగా నిలబడి ఉన్నాయి. ఆమెకు ఎక్కడ లేని కోపం వచ్చింది. ముసలాడు అబద్ధం చెబుతున్నందుకు మింగేసేలా చూసింది. ముని గాబరా పడ్డాడు.

"ఏడి? అతనేడీ? మీరు అతని వాళ్లు. మళ్లీ నా ఇంటికెందుకొచ్చారు?" అని మేకల్ని విడివిడిగా ప్రశ్నించాడు. చెవులు నలిపాడు. వీపుమీద బాదాడు. ఇంగ్లీషతనికి అన్యాయం జరిగిపోయిందన్నట్లు లోలోన మధన పడ్డాడు. మేకలు అతణ్ణి తప్పించుకుని, అటూ ఇటూ పరుగెత్తడం మొదలెట్టాయి.

ముని భార్యకు వళ్లు మండిపోయింది.

"ఇదిగో... ఏమయ్యోయ్. చూడబోతే నువ్వెక్కడో దొంగతనమే చేసినట్లున్నావ్. అదే నిజమైతే ఈ రాత్రికే పోలీసులు నీ బొక్కలు విరగ్గొడతారు. ఈ విషయంలో ఏదేమైనా నువ్వే బాధ్యుడివి. నన్ను మాత్రం ఈ కేసులో ఇరకించొద్దు. నేనీరోజే ఇప్పుడే పుట్టింటి కెళ్తున్నాను. నీలాంటి దౌర్భాగ్యుడితో కలిసి ఉండడమెంత కష్టం?" అతణ్ణి దోషిని చేసి, ఆమె గిరుక్కున వెనక్కి తిరిగింది..



ఇటీవల్లే కన్ను మూసిన ప్రఖ్యాత ఇండో-ఆంగ్లియన్ రచయిత ఆర్.కె. నారాయణ్‌కు నివాళు లర్పిస్తూ అనువదించిన కథ ఇది. ఒక గుర్రం-రెండు మేకలు అనే కథ ఆయన రాసిన ప్రసిద్ధ కథల్లో ఒకటి.

\- దేవరాజు మహారాజు



## బాలీవుడ్ విలన్ పెళ్లి!

అవునండీ, టీవీ సీరియల్స్‌తో పేరు సంపాదించిన రేణుకాశహాణేకీ, బాలీవుడ్ విలన్ అశుతోష్‌రాణాకూ ఈ మే నెలలో పెళ్లయిపోయింది. చాలాకాలంగా ప్రేమించుకుంటున్న జంట వీరు. పెళ్లయాక ముంబయికి తిరిగిరాగానే రాణా షూటింగులకు వెళ్లిపోయాడు. కొంతకాలం తరువాత దంపతులిద్దరూ లండన్‌కు హనీమూన్‌కు వెళ్లాలని అనుకుంటున్నారు. "స్టేషన్‌కొచ్చేసరికి అక్కడేదో పొలిటికల్ ర్యాలీ వుండటంతో అతికష్టంమీద దారి చేసుకుని బయటపడ్డాము" అంది రేణుక నవ్వుతూ. అక్కడ ఒక ప్రారంభోత్సవం జరిపించి, తరువాత పెళ్లికి తయారయ్యారట ఇద్దరూ. తల్లి సమయానికి రాలేకపోవటం చేత రేణుక సోదరే కన్యాదానం నిర్వహించిందట. మొత్తానికి రకరకాల ఊహాగానాలూ, వదంతుల మధ్య ఈ జంట ఏమవుతుందోనని అభిమానులకు గాభరాగానే వుండేది. దానికితోడు రేణుక కొంతకాలం క్రితం "మాకు పెళ్లి అవసరం లేదు" అంటూ ఇంటర్వ్యూ ఇచ్చింది పత్రికలకు. సో, కథ సుఖాంతం!

ఎస్.